


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం, 14 ఆగస్టు 2025

8 పేజీలు


### బంగారు కుటుంబాలు భవిష్యత్‌లో

# మార్గదర్శులుగా మారాలి..

-ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలందరూ అర్హులే

-పేదరికం లేని సమాజం కోసమే పీ4 విధానం.. పీ4లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపు

-రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆగస్టు 15 నుండి అమలు చేయనున్న ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలందరూ అర్హులేనని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో పీ4పై సమీక్షించిన మంత్రి కందుల దుర్గేష్ పలు అంశాలపై మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రధానంగా ఉచిత బస్సు ప్రయాణం గురించి స్పష్టమైన వివరణ ఇచ్చారు. మహిళలు నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులు మినహా రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ తదితర 5 కేటగిరి బస్సుల్లో ఎటువంటి ఛార్జీ లేకుండా ఉచితంగా ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించ వచ్చని తెలిపారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారం ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజలందరికీ మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదే విధంగా రూ.4 వేలకు పెన్షన్ల పెంపు చేపట్టడం కూటమి ప్రభుత్వ సాహసోపేత నిర్ణయంగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు.

**-పి4తో పేదరికం లేని సమాజం స్థాపన సాధ్యం : మంత్రి కందుల దుర్గేష్**

సమాజం బాగుండాలన్న సత్సంకల్పంతో పేదరికం లేని సమాజం కోసమే సీఎం చంద్రబాబునాయుడు పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట నర్ షిప్) విధానం తీసుకొచ్చారని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పీ4 అమలు ద్వారా భవిష్యత్‌లో సమాజంలో మంచి

- తరువాయి 2లో..

### భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈనేపథ్యంలో జిల్లా అధికారులు, మండల తహశీల్దారులకు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేసామని ఆయన తెలిపారు. భారీవర్షాల దృష్ట్యాక్షేత్రస్థాయిలో అధికారులంతా అందుబాటులో ఉండి రైతులను అప్రమత్తం చేసి వారికి తగుసూచనలు సలహాలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చెయ్యాలని, అవసరమైన సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. చాలా ఏళ్ళు క్రితం నిర్మించి శిథిలవస్థకు సిద్ధంగా ఉన్న భవనాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా కాకినాడ కలెక్టరేట్‌లో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లాలో వర్షాల వలన ఎటువంటి ఇబ్బంది ఏర్పడినా రోడ్లు తెగినా, చెట్లు కూలినా, ట్రాఫిక్ ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్‌లో ఉన్న సిబ్బంది ఫోన్ చేసి వెంటనే సమాచారం తెలియజేయాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలోనూ, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు సమీపంలో ఉన్న రెవెన్యూ డివిజన్, తహసీల్దార్, తాసిల్దార్ కార్యాలయానికి సమాచారం తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

- తరువాయి 2లో..

### రానున్న రెండు రోజుల్లో

# భారీ వర్షాల హెచ్చరికలు

- బొమ్మూరు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు 8977935611
- ఆర్డీవో రాజమండ్రి 0883 - 2442344
- ఆర్డీవో కొవ్వూరు 08813- 231488
- 24 / 7 పర్యవేక్షణ కోసం ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఉత్తర ఆంధ్రప్రదేశ్ &దక్షిణ ఒడిశా తీరానికి సమీపంగా అల్పపీడనం ఏర్పడటంతో, ఆగస్టు 13 నుండి 14 వరకు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు, ఆమేరకు క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు. బుధవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్‌ఏ కమిషనర్ జి.జయలక్ష్మిలు అమరావతి నుంచి దృశ్య మాధ్యమం ద్వారా జిల్లా కలెక్టర్‌లకు ముందస్తు చర్యలుపై సూచనలు చేయడం జరిగింది.

- తరువాయి 2లో..



### భారీ వర్షాల కారణంగా

# ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** భారీవర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ మీడియాతో మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీ వర్షాల కారణంగా గిరిజన ప్రాంతంలో వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున మారుమూల ప్రాంతాలలోని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కాలువలు దాటవద్దని ఆయన అన్నారు. ఎవరైనా కాలువలు దాటవలసి ఉంటే పూర్తిగా ఉధృత ప్రవాహం తగ్గిన తర్వాత కాల్వలు

- తరువాయి 2లో..

### దళితుల ఐక్యతపై

# దేశ వ్యాప్త కుట్ర

- మాల మహానాడు

(నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్)ఆర్ఎస్ రత్నాకర్



**పిఠాపురం,మేజర్‌న్యూస్:** దళితుల ఐక్యతపై దేశవ్యాప్తకుట్ర జరుగుతుందని, మోడీ, బిజెపి, చంద్రబాబు నాయుడు ఈ కుట్రలో భాగస్వాములని మాల మహానాడు (నేషనల్ ప్రెసిడెంట్ ఫర్‌రాక్స్) ఆర్ఎస్ రత్నాకర్ విమర్శించారు. స్థానికఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ... చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగబట్టి తొక్కేసే కార్యక్రమాన్ని భుజాన్ని వేసుకుని నడిపిస్తున్నాడని,అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గంపై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయని విమర్శించారు. దళితులను ముఖ్యంగా మాలలను వాడుకున్నటువంటి హోల్సేల్ మేనమామ, జగన్మోహన్‌రెడ్డి దీనిపై కనీసం నోరు మెదపకపోవడం ఈనాటికి తన స్టాండ్ ఏంటో చెప్పకపోవడం,అత్యంత బాధాకరమన్నారు. కులాన్ని, మతాన్ని రెచ్చగొట్టి ఈదేశాన్ని విభజించి,

- తరువాయి 2లో..

# బంగారు కుటుంబాలు భవిష్యత్‌లో మార్గదర్శులుగా మారాలి..

**మొదటిపేజి తరువాయి**

మార్పువస్తుందని మంత్రి దుర్గేష్ ఘంటాపథంగా వెల్లడించారు. ఈక్రమంలోబంగారు కుటుంబాలను, మార్గదర్శులను అనుసంధానం చేసేలా కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. బంగారు కుటుంబాలకు కావలసిన అవసరాలను గుర్తించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో 7862 బంగారు కుటుంబాలను,19901 మంది బంగారు కుటుంబంలో వ్యక్తులను,685 మంది మార్గదర్శులను గుర్తించడం జరిగిందన్నారు. వారు ఆయా కుటుంబాలను దత్తత తీసుకోవడం కోసం అనుసంధానం చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో బంగారు కుటుంబాలు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే తమ ఉద్దేశమన్నారు. కేవలం డబ్బుకన్న వాళ్లే మార్గదర్శులుగా ఉండాలన్న నిబంధనేమీ లేదని, నైపుణ్యాలను పంచుకోవడం ద్వారా, తమకు తోచిన సాయం చేయడం ద్వారాకూడా మార్గదర్శులుగా మారవచ్చున్నారు.కేవలం వ్యాపారస్థులే కాకుండా రాజకీయ నాయకులు కూడాఈకార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్న విషయం గుర్తుచేశారు. ఇటీవల సీఎం కొవ్వూరు నియోజకవర్గం వచ్చిన సమయంలో జరిగిన ఆసక్తికర ఘటనను వివరించారు. బంగారు కుటుంబంలో ఉన్న ఒక అమ్మాయి ఒక మార్గదర్శి వల్ల బాగా చదువుకోగలుగుతున్నానని, భవిష్యత్ లో తాను మార్గదర్శిగా మారతానన్న విషయం ఈ సందర్భంగా ఉదహరించారు. ఆ అమ్మాయి భవిష్యత్‌లో పది మందికి సాయం చేసే స్థాయికి ఎదగుతానన్న స్ఫూర్తిదాయకమైన మాటలను మంత్రి గుర్తుచేశారు. బంగారు కుటుంబాలు భవిష్యత్ లో మార్గదర్శులుగా మారాలని మంత్రి దుర్గేష్ సూచించారు. అంతేగాక పేదల కళ్లలో ఆనందం నింపేందుకు ప్రతి ఒక్కరూ తమదైన శైలిలో భాగం పంచుకోవాలన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో 17 లక్షల మంది బంగారు కుటుంబాలను గుర్తించాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రభుత్వం సమన్వయకర్తగా వ్యవహరించి సమాజంలోని కుటుంబాలు ఒకరికొకరు సహాయం చేసుకొని విధంగా ఒక స్వయం నిర్వహణ సామర్థ్యం కలిగిన వ్యవస్థను నిర్మించడానికి కార్యక్రమం ఉపకరిస్తుందని భావిస్తున్నామన్నారు.మార్పు కోసం ముందడుగు వేసే నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి చర్యలు చేపడతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ షేక్ వజీరుద్దీన్, కౌన్సిలర్లు నిడదవోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె. సతీష్, పెరవలి మండల ప్రత్యేక అదికారి ఎం.సునీల్ వినయ్, నిడదవోలు మండల ఎంపీడీవో వీఎస్ వీఎల్ జగన్నాధ రావు, మున్సిపల్ కమిషనర్ తోటా శ్రీకృష్ణవేణి, నిడదవోలు మండల తహశీల్దార్ బి.నాగరాజు నాయక్, ఉండ్రాజవరం మండల ఎంపీడీవో వీ.వీ.వీ.ఎస్ రామారావు, ఉండ్రాజవరం మండల తహశీల్దార్ పీఎన్ డీ ప్రసాద్, పెరవలి మండల ఎంపీడీవో గంటా శ్రీనివాసు,పెరవలి మండల తహశీల్దార్ కె.నిరంజన్, స్థానిక ప్రజాప్రతినిధులు నిడదవోలు పోలిరెడ్డి వెంకటరత్నం, ఉండ్రాజవరం కె.సత్యనారాయణ (బాలాజి), నిడదవోలు రంగా రమేష్ పాల్గొన్నారు.

# దళితుల ఐక్యతపై దేశ వ్యాప్త కుట్ర

**మొదటిపేజి తరువాయి**

దేశాన్ని అమ్ముకునే పనిలో ఉన్న మోడీ తన గుజరాతి పరివారం మొత్తాన్ని ఎలక్షన్ కమిషన్ పావుగా వాడుకుని దొంగతనంగా గెలిచి, తన పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు.రిజర్వేషన్ పేరుతో ఎంగిలి మెతుకులు పడేసి, అందులో వాటాల కోసం కొట్టుకు చావండి అనే ఉద్దేశంతోనే ఈఎస్సీ వర్గీకరణ తెరపైకి తేవడం జరిగిందని, ఈ దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థల్ని మోడీ నిర్వీర్యం చేశారని, దమ్ముంటే ఎలక్షన్లు రద్దుచేసి స్వతంత్రంగా బ్యాలెట్ పేపర్ తో గెలిచి తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. బిజెపి, కులాల మతాల పేరుతో ప్రజలను విభజించి పాలించే పద్ధతి ఎంతో కాలం కొనసాగదన్న విషయాన్ని గమనించాలని,అపూర్వ సహోదరులు, గురు శిష్యులు అయిన చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి ఇద్దరు కూడా మాల సామాజిక వర్గం పై సాధిస్తున్న కక్ష సాధింపు విషయంలో ఇకనైనా పునరాలోచన చేసుకోవాలని, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సిందేనని, తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమేనని, శాంతియుత నిరంతర పోరాటం, పార్లమెంట్లో అమెండ్మెంట్ చేసేవరకు, ఇప్పుడు ఇచ్చిన ఏడుగురు జడ్జిల తీర్పును 11 జడ్జిల, అంతకన్నా ఎక్కువ జడ్జిలతో ఈ తీర్పును పునః సమీక్షించేంతవరకు ఈ నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కూసి కొండబాబు, ఏమ్ముల సత్తిబాబు, సలాది బాబులు, కాకర వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగ సమస్యలు పరిష్కరించకుంటే అధఃపాతాళంలోకి ఆక్వా పరిశ్రమ

- ఆక్వా ఫెడరేషన్ సలహాదారుడు త్సవటపల్లి నాగభూషణం
- సిండికేట్ వ్యవస్థను రూపిమాపితేనే ఆక్వారంగం బతుకుతుంది
- ప్రభుత్వం చొరవచూపి పరిష్కరించాలని డిమాండ్

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోతున్న ఆక్వా రంగాన్ని ప్రభుత్వం ఆదుకోకుంటే ఆక్వారైతులు పూర్తిగా నష్టాల ఊబిలోకి కూరుకుపోయి రాబోయే రోజుల్లో ఆక్వా పరిశ్రమే కనుమరుగయ్యే పరిస్థితి ఎదుర్కర్కోవలసి వస్తుందని ఆక్వా ఫెడరేషన్ సలహాదారుడు త్సవటపల్లి నాగభూషణం ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సరిహద్దుల్లో చనిపోతామని తెలిసినా ఎలా దేశ రక్షణ కోసం జవాను ముందుకు వెళతాడో.. నష్టం తప్పదని తెలిసినా ప్రస్తుత పరిస్థితుల్లో ఆక్వారైతు ఆక్వారంగంలోనే కొనసాగుతున్నారని, ఇది చాలా ప్రమాదకర అప్పల ఊబిలోకి నెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వారంగంలో ఉన్న సమస్యలన్నిటీపైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలను చూపాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో తొలగించిన విద్యుత్తు కనెక్షన్లను కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, రాష్ట్రంలో సుమారు 12 వేల కనెక్షన్లు సబ్సిడీను కోల్పోతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆక్వా పరిశ్రమను 4.50 లక్షల ఎకరాల్లో ఉన్న సాగును పదిలక్షల ఎకరాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో నిర్వహించిన ఆక్వా రైతుల సదస్సులో కోరారని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విస్తీర్ణం మరింత దిగజారిపోయేలా ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చాక విదేశీ సుంకం 25శాతం పెంచుతామని ప్రకటించగానే అదిఅమలు కాకుండానే ఆమాటను ఆధారంగా చేసుకున్న



ఎక్స్‌పోర్టర్లు టన్నుకు రూ.30 వేల నుంచి రూ.40 వేలు తగ్గించి వందల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, రైతుల కష్టం రైతులకు దక్కకుండా చేస్తున్న డబ్బును రైతులకు దక్కేలా చేస్తే రైతుల పాలిట దైవంగా ప్రభుత్వం మారేదన్నారు. మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సీడ్‌కు సంబందించిన మేత మీద విదేశీ సుంకం పూర్తిగా తొలగించారని, అయినప్పటికీ టన్నుకు రూ.25 వేలు నుంచి రూ.30వేలు తగ్గించాల్సి ఉన్నా అది అమలు కాకపోయినా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో రైతులు అపార నష్టాన్ని చవిచూస్తున్నారని తెలిపారు.

విద్యుత్తు ట్రాన్ఫార్మర్ల ఏర్పాటు విషయంలో తెలంగాణా ప్రభుత్వంతో పోల్చుకుంటే మనకు అత్యధికంగా 60 శాతం ఎక్కవ డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆక్వా చెరువులకు ఎక్కువగా 100 కేవీఏ, 63 కేవీఏ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో ఇది భారీ తేడా కనపడుతుందని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధిని కల్పిస్తోన్న ఆక్వారంగానికి ఒక్క విద్యుత్తు సరఫరాలో రాయితీ తప్ప మరింకేమీ ఆశించడంలేనప్పటికీ ప్రభుత్వం కరుణించడం లేదని నాగభూషణం నిరాశను వ్యక్తం చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

**మొదటిపేజి తరువాయి**

కంట్రోల్ రూమ్ నెంబర్లు వివరాలు:
కాకినాడ కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ సిబ్బంది, ఫోన్ నెంబర్ల వివరాలు

1.13వ తేదీ బుధవారం
రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు కె.సతీష్ నాయుడు- 9515950989.

2.14వ తేదీ గురువారం
ఉదయం 8.00నుండి మధ్యాహ్నం 2.00 వరకు ఎండీ అహమద్ ఉన్నిసా- 9391957377, మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 8.00 వరకు ఎన్. శ్యామల- 9989468610,రాత్రి 8.00 నుండి మరుసటి రోజు ఉదయం 8.00 వరకు.

3.15వ తేదీ శుక్రవారం
ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు
కె.సురేష్‌కుమార్
-8247655141.
మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 8:00 వరకు ఎల్‌వి రఘు తేజ- 9553393102, రాత్రి 8.00 నుండి ఉదయం 8.00 వరకు ఆర్. ఆనందబాబు- 6304032530.

4.16వ తేదీ శనివారం
ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు
జి.ఎస్.ఎస్. శ్రీధర్-9491343550,
మధ్యాహ్నం 2.00 నుండి రాత్రి 8.00 వరకు
సుధా మాధురి-
9502017997, రాత్రి 8.00 నుండి మరుసటి రోజు ఉదయం 8.00 వరకు ఎం.రామశ్రీలక్ష్మీ-
9676361332, కొత్తపల్లి అనిల్-
9492345684.

# రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాల హెచ్చరికలు

**మొదటిపేజి తరువాయి**

స్థానిక కలెక్టరేట్ దృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ వాతావరణ హెచ్చరికలు నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బొమ్మూరు కలెక్టరేట్‌లో, అదే విధంగా రెండు డివిజన్ మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. బొమ్మూరు కలెక్టరేట్ లోజిల్లా కంట్రోల్ రూమ్ నంబర్: 8977935611 ద్వారా 24 /7 మూడు షిఫ్ట్ ల్లో సిబ్బందిని నియమించి అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు తెలియ చేశారు. రాజమండ్రి, కొవ్వూరు డివిజన్ పరిధిలో కూడా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆర్డీవో లను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. అన్ని మండల కేంద్రాలలో అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా యంత్రాంగం అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆర్డీవో రాజమండ్రి 0883-2442344, ఆర్డీవో కొవ్వూరు 08813- 231488 కంట్రోల్ రూమ్ నెంబర్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజి తరువాయి**

దాటాలన్నారు. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలు వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించబోమని ఆయన అన్నారు. మైదాన ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులు వర్షాలు తగ్గేవరకు పర్యటక ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని ఈ విషయాన్ని పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు గమనించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వర్షాలు, వరదలకు సంబంధించి కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్లు 18004252532, 08864-243561 నెంబర్లలో వరదలకు సంబంధించిన సహాయ చర్యలకు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# యర్రవరంలో పొలం పిలుస్తోంది




ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : పొలం పిలుస్తోందిలో భాగంగా యర్రవరంగ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏ డి శ్రీనివాసరావు, హార్టికల్చర్ మండల అధికారి దివ్యశ్రీ, వ్యవసాయ అధికారి నరసింహారావులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, మరియు అనుబంధ రంగాల ఆధ్వర్యంలో అధికారులు రైతులకు వ్యవసాయము సాగుకు, క్రిమి కీటకాల నిర్మూలనకు అవలంబించవలసిన పద్ధతులపై చర్చించారు. లాభసాటిగా ఉన్న వ్యవసాయని ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఆర్టికల్చర్ లోఆయిల్ ఫామ్ వ్యవసాయ వలన రైతులకు లాభసాటిగా ఉంటుందని,భూమి సారవంతముగా వుంటుందని అధికారులు తెలిపారు. ఎరువులు ఉపయోగములో పాతపద్ధతులను పాటించడం వలన భూమి సారవంతగా ఉంటుందని, మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టికల్చర్ ఏ డి శ్రీనివాసరావు, మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతిలో వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం సబ్సిడీల రూపంలో అందించు చున్నారని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియాతోపాటు నానో యూరియా పిచికారిపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. రైతులు కు మరింత సమాచారం కొరకు రైతు సేవా కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,ఆకుల నాని, రైతులు బీసెట్టి ప్రసాద్,బద్ది దివాణం,కొల్లుమల్ల జగ్గారావు,బొరుసు ప్రసాద్,వ్యవసాయ శాఖ సిబ్బంది,మనోజ్ ,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జమాల్ ఖాన్



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులుగా జమాల్ ఖాన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి, మఠం భాస్కర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకి సముచిత స్థానం ఖచ్చితంగా ఉంటుందని అన్నారు. మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంస్థాగత ఎన్నికలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాటాడుతూ పార్టీలో నిబద్ధత, క్రమశిక్షణతో ఉండాలని కోరారు. అలాంటి కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. పార్టీలో విభేదాలు లేకుండా సక్రమంగా సాగుతూ అభివృద్ధి సంక్షేమాలను అందిపుచ్చు కోవాలని దానికి సమర్ధ నాయకత్వం అవసరం అన్నారు. అనంతరం నిర్వహించిన చింతూరు మండలపార్టీ అధ్యక్షులు ఎన్నికల కార్యక్రమంలో జమాల్ ఖాన్ ని ఏకగ్రీవంగా గ్రామ, క్లస్టర్, బూత్ , మండల కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ జమాల్ ఖాన్ ఎన్నికను ఆమోదించినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జమాల్ ఖాన్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జమాల్ ఖాన్ మాటాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిల బెట్టుకుంటానని ప్రతీ కార్యకర్తకి అందుబాటులో ఉంటూ పార్టీకి మంచిపేరు తెస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్, చింతూరు మాజీ మండలపార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, సురేష్ చౌదరి, ఒబులేని నరసింహారావు,పాల్గొన్నారు.

## గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించండి

**- ఎంపీడీవో యాదగిరిశ్వరరావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో బాల్య వివాహాలు అడ్డుకోవడమే కాకుండా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని ఎంపీడీవో యాదగిరిశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు మండలానికి చెందిన మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు.

టీనేజ్ గర్భవతులు, బరువు తక్కువ పిల్లలు,అంగన్వాడీలో ఉన్న పెరామీ టర్స్‌లో ఉన్న పాయింట్స్ తదితర విషయాలు సమావేశంలో రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, మహిళా పోలీసులు ఉన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ -2025 పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి.ఎస్.సి. డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి వేద సంహిత ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ జూనియర్ అంతర జిల్లాల అథ్లెటిక్ చాంపియన్ షిప్ – 2025 పోటీలలో షాట్ పుట్ మరియు డిస్కస్ త్రో పతకాలు సాధించి, జాతీయస్థాయి చాంపియన్ షిప్– 2025 పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ జూనియర్ అంతర జిల్లాల అథ్లెటిక్ చాంపియన్ షిప్ – 2025 పోటీలు చీరాలలో గల వీఆర్ఎస్, వై ఎన్ ఆర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు జరిగాయి. ఈపోటీలలో అండర్–20 కేటగిరీలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి వేద సంహిత షాట్ పుట్ విభాగంలో 10.52 మీటర్లు విసిరి ప్రథమ స్థానం, డిస్కస్ త్రో లో 24.71 మీటర్లు విసిరి ద్వితీయ స్థానంలో నిలిచి బంగారు, రజిత పతకాలను సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా సాంస్కృతిక అంశాలతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఆనందానికి, శారీరక దృఢత్వానికి దోహద పడతాయని అన్నారు. జాతీయ స్థాయిలో చక్కని ప్రతిభ కనబరచి బంగారుపతకం సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇంచార్జ్ మూర్తి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు, తల్లిదండ్రులు బంగారు పతకం సాధించిన పి వేద సంహితను అభినందించారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో 22న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**– అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేం చేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈ నెల 22వ తేదిన శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజ యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భ ంగా ఆమె తెలుపుతూ ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు ఈ నెల 20వ తేది సాయంత్రం 5 గంటల లోపు తమ పేర్లు మహిళ భక్తులు నమోదు చేసుకోవాలని, ఆశక్తి గల భక్తులు ఈ ఫోన్ నెంబర్లు 9849898065, 9000488945, 7382256912లకు సంప్రదించాలని ఆమె తెలిపారు.

## బిటెక్ మొదటి సంవత్సరంలో రెండవ ఫేజ్ కౌన్సిలింగ్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె & బిటిహెచ్ స్వీడన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కొలాబొరేటివ్ ప్రోగ్రామ్ మొదటి సంవత్సరంలో రెండవ ఫేజ్ కౌన్సిలింగ్ బుధవారం సెనేట్ హాలు నందు జరిగినది. ఈ కౌన్సిలింగ్‌లో బీటెక్–సిఎస్ఈ, సిఎస్ఈ (ఏఐఎంఎల్), ఈసిఈ బిటిహెచ్ స్వీడన్ ద్వారా ప్రవేశాలు పొందేందుకు 10 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో సిఎస్ఈ(ఏఐఎంఎల్)లో ముగ్గురికి, సిఎస్ఈలో ఐదుగురికి ప్రవేశం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం రెక్టార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, డైరెక్టర్, అడ్మిషన్స్ ప్రొ.కె.రాము, డైరెక్టర్, కార్పొరేట్, అలూమ్ని & ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొ.ఏ.స్వర్ణకుమారి మరియు యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావుల ఆధ్వర్యంలో జరిగింది.

## 15న శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తొలితిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు శ్రావణ మాసం సందర్భంగా ఈ నెల 15వ తేది శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడునని, పూజకు కావలసిన సామాగ్రి దేవస్థానం వారు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దేవస్థానం ఇఓ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.


## తుని పురపాలక సంఘం

ఆర్ఒసినెం. 388/2017/ఇ1 తేది 13-08-2025

**"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధుల నుండి 9 పనులు చేపట్టి పూర్తిచేయుటకు సంబంధించిన"ఇ" ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది.14-08-2025 ఉదయం గం.11.00 నుండిwww.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.


సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ ఫోన్ నెం.9849905806,08854-253506

e-mail : tunimunicipality@gmail.com

సం/-ఎ.వెంకటరావు
కమిషనరు,
తుని పురపాలకసంఘం

# పదవులు అలంకారం కాదు.. అది ఒక బాధ్యత

**- కూటమి ప్రభుత్వంలో కష్టపడే వారందరికీ గుర్తింపు**
**- సహకార సంఘాలు బలోపేతంతో అన్నదాతకు మేలు**
**- బ్రహ్మపురి సహకార సంఘం కమిటీ ప్రమాణ స్వీకార సభలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**కె.గంగవరం,మేజర్ న్యూస్ :** కూటమి పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని, పదవి ఒక అలంకారం మాత్రమే కాదని అదొక పెద్ద బాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం కె. గంగవరం మండలం బ్రహ్మపురి సహకార పరపతి సంఘంకు ఎన్నికైన నూతన పాలక కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమం మార్కెట్ యార్డు చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్‌గా గెడ్డం పల్లపరావు (బన్నీ) సభ్యులుగా చోడి ఆదిలక్ష్మి, కూరాటి దుర్గలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పి ఎ సి ఎస్)లు ద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా గాడి తప్పిందని, కనీసం అన్నదాతలను పలకరించే పరిస్థితి కూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి పాలన సాగిస్తున్నామన్నారు. రైతాంగానికి ప్రాముఖ్యమైన పి ఎ సి ఎస్ లకు పునర్జీవం తీసుకొచ్చి రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది అన్నారు. గుంతలు రహిత రోడ్ల నిర్మాణం, ఎన్నికల హామీలైన పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, డీఎస్సీ, అన్నదాత సుఖీభవ పథకం తూచా తప్పకుండా అమలు చేశామన్నారు. ఆగస్టు 15న ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రవేశం హామీ నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గంలోని 31 సొసైటీలో పార్టీ కోసం కష్టించి పని చేసిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తూ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి అభివృద్ధిని చూసి తట్టుకోలేని వైసిపి నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సొసైటీ త్రీ మెన్ కమిటీ కార్యవర్గాన్ని వాసంశెట్టి సత్యం, ఏఎంసి చైర్మన్, చిర్రా రాజ్ కుమార్, చాపిరెడ్డి విశ్వనాథ బాలాజీ, కూటమి పార్టీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదిత్య యూనివర్సిటీ ఇఇఇ విభాగంలో గెస్ట్ లెక్చర్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్.పి.ఇ.ఎస్. ఎన్. రాజు అసిస్టెంట్ ప్రొఫెసర్.స్కూల్ ఆఫ్ ఎనర్జీ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఐఐటీ గౌహతి నేతృత్వంలో “ఎలక్ట్రిక్ వెహికల్స్ అండ్ మైక్రో గ్రిడ్”, అనే అంశంపై అతిథి ఉపన్యాసన్ని నిర్వహించారు. ఈ ఉపన్యాసంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ అండ్ మైక్రో గ్రిడ్ మరియు స్మార్ట్ గ్రిడ్ ఇంటెగ్రేషన్ అఫ్ రెన్యూబుల్ ఎనర్జీ సోర్సెస్ ( సోలార్ పవర్, విండ్ పవర్) డిఫరెంట్ టోపాలజి అండ్ కంట్రోల్ ఆల్గోరిథమ్స్ ఆఫ్ పవర్ ఎలక్ట్రానిక్స్ కన్వర్టర్ మరియు పవర్ ఎలక్ట్రానిక్స్ అప్లికేషన్, గ్రిడ్ ఎనర్జీ స్టోరేజ్ అండ్ ఫ్లెక్సిబుల్ లోడ్స్ ఉపయోగాల గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా ఇ.ఇ.ఇ విభాగాధిపతి డా.వి .శ్రీనివాస రావు అతిథి వక్త ని పరిచయం చేస్తూ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ప్రో చాన్సలర్ డా.ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ చాన్సలర్ డా.ఎం. బి. శ్రీనివాస్ ప్రో వైస్ ఛాన్సలర్లు డా. ఎస్. రమా శ్రీ మరియు డా. ఆదిరెడ్డి. రమేష్ , రిజిస్ట్రార్ డా.జి. సురేష్ పాల్గొన్నారు.

# వెండితెరపై నవ్వుల రేడు రేలంగి

**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**
**- హాస్య నట చక్రవర్తి, పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య 115వ జయంతి పురస్కరించుకొని రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మంత్రి కందుల దుర్గేష్**
**- తెలుగు తెరపై చెరగని నవ్వుల సంతకం రేలంగి వెంకట్రామయ్య అని తెలిపిన మంత్రి దుర్గేష్**
**- తనదైన నట వైదుష్యంతో ప్రేక్షకులను నవ్వించిన రేలంగి చిరస్మరణీయుడని కీర్తించిన మంత్రి దుర్గేష్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తెలుగు సినిమా హాస్యానికి పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య మకుటం లేని మహారాజు అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. హాస్య నట చక్రవర్తి, పద్మశ్రీ అవార్డు గ్రహీత కీ.శే. రేలంగి వెంకట్రామయ్య 115వ జయంతి పురస్కరించుకొని బుధవారం రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ వద్ద కందుల దుర్గేష్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు తెరపై చెరగని నవ్వుల సంతకం, వెండితెరపై నవ్వుల రేడు రేలంగి అని ఆయన ప్రస్థానాన్ని మంత్రి దుర్గేష్ మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు చిత్రసీమ నవ్వుల వనంలో వాడని పువ్వు హాస్యనట సామ్రాట్ రేలంగి అని కొనియాడారు. తన ఆకారంతోను, ఆహార్యంతోను ఆడియన్స్‌ను హాస్యపు ఊయలలు ఊగించిన నవ్వుల రేడు ఆయన అని పేర్కొన్నారు. ఒకే షాట్‌లో ముఖంలోని భావాలు మార్చి ప్రదర్శించడం, అందుకు అనుగుణంగా డైలాగ్‌లను టైమింగ్‌లో పలికి హాస్యం పండించడంలో ఆయనకు ఆయనే సాటిగా పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. కీలుగుర్రం, గుణసుందరి కథ, పాతాళ భైరవి, పెద్ద మనుషులు, మాయా బజార్, మిస్సమ్మ లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించడంతో పాటు వందలాది చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి వెండితెరను ఏలిన హాస్యపురాజు రేలంగి అని కీర్తించారు. దశాబ్దాల తన సినీ ప్రయాణంలో ఎన్నో విభిన్నమైన కథలు, విలక్షణమైన పాత్రలు, విరామమెరుగని విజయాలు రేలంగి ఖాతాలో కనిపిస్తాయని, ఒక్క మాటలో చెప్పాలంటే రేయింబవళ్లు చెప్పుకున్నా తరగని చరిత్ర రేలంగిదని మంత్రి దుర్గేష్ అన్నారు. తెలుగు సినిమా హాస్య కుటుంబ వంశవృక్షాన్ని వివరిస్తే మొదటి స్థానం రేలంగిదేనన్నారు. తనదైన నట వైదుష్యంతో ప్రేక్షకులను నవ్వించిన రేలంగి చిరస్మరణీయుడని మంత్రి దుర్గేష్ అన్నారు.

## జడ్డంగిలో రహదారి భద్రతపై అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి గ్రామంలో రహదారి భద్రత పై స్థానిక ఎస్ఐ చిన్న బాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జడ్డంగి సెంటర్‌లో ప్రజలకు రహదారి ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, మోటార్ వాహన చట్టాలు, హెల్మెట్ ధరించడం అవసరం వంటి అంశాలపై ఎస్ ఐ చిన్న బాబు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించరాదని, వాహన పత్రాలను ఎప్పుడూ సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెట్ ధరించిన డ్రైవర్‌లకు, భద్రతా చర్యలను అనుసరిస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేశారు. ఈ సానుకూల చర్య ద్వారా ప్రజల్లో రహదారి భద్రతా నియమాల పట్ల ఆసక్తి, బాధ్యతాభావం పెరిగేలా చేయడమే లక్ష్యమని ఎస్ ఐ తెలిపారు.

## రాజవొమ్మంగిలో పొంగిపొర్లుతున్న వాగులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి శాంతినగర్, నెల్లిమెట్ల, లబ్బర్తి, ఎర్రంపాడుతదితర వాగులు పొంగి పోర్లతున్నా యని వాగులు అవతలకు వెళ్లే ప్రజలు అప్రమతంగా ఉండాలని స్థానిక ఎస్ఐ నరసింహమూర్తి కోరారు. బుధవారం మండలంలోని ఎడ తెరుపు లేని వర్షం కురవడంతో కొండ వాగులు పొంగి పొర్లాయి. మండల కేంద్రం నుండి వాగులు దాటి వెళ్లే గ్రామాల ప్రజలు రాకపోకులు నిలిచిపోయాయి. వాగులు ప్రవాహం తగ్గే వరకు ప్రజలు వాగు దాట వద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేసి పహార నిర్వహించారు.

## ఎటపాక బిజెపి మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్‌పై తిరంగా ర్యాలీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా యాత్రను అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటవిరాక మండలం నెల్లిపాక గ్రామం నుండి చోడవరం గ్రామం వరకు మోటర్ సైకిల్ పై తిరంగా యాత్ర చేయడం జరిగింది.ఈ యాత్ర నెల్లిపాక సెంటర్ నుండి మొదలయ్యి చోడవరం గ్రామం వరకు అక్కడ నుంచి నెల్లిపాక గ్రామంలో కూడా తిరంగా యాత్ర చేయడం జరిగింది.తిరంగా యాత్ర విశిష్టత దాన్ని ప్రధాని మోడీ ఎందుచేత ప్రవేశపెట్టారు అనే విషయాలను మండల అధ్యక్షులు తెలియజేయడం జరిగింది.ఇలాంటి యాత్ర ద్వారా ప్రజల్లో జాతీయ జెండా ప్రతి ఇంటి మీద ఉండాలి అనే విషయం గురించి అవగాహన కల్పించడం జరిగింది.అలాగే స్వతంత్ర సమరయోధుల ప్రాణత్యాగాలు చిరస్మరణీయమని, మరచిపోలేనివి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే. సతీష్ కుమార్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి మడకం. వెంకటేష్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి.రామకృష్ణ, కొర్సా. రామకృష్ణ, గుండి.నాగిరెడ్డి, తెల్లం.శ్రీను, కనితి అజయ్,సాయం సంతోష్, మోసం రాంచరణ్, కనితి కళ్యాణ్, తుర్రం విజయ్,సోడా శేఖర్ మరియు నెల్లిపాక గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పిఎంవి బి.ఆర్.వై. పథకం ద్వారా ఉభయులకు ప్రయోజనం

**-ఉద్యోగికి అదనపు వేతనం.. యజమానికి ఆర్థిక ప్రోత్సాహం**

**- ఈపీఎఫ్ఓ ప్రాంతీయ కమిషనర్ కె.వెంకటేశ్వర్లు**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి లివికసిత భారత్ రోజ్ గార్ యోజన" (పిఎంవి బిఆర్ వై) కింద నమోదు చేసినట్లు అయితే ఉద్యోగికి అదనపు వేతనం, యజమానికి ఆర్థిక ప్రోత్సాహం మొత్తం లభిస్తుందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ప్రాంతీయ కమిషనర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఉదయం రాజమహేంద్రవరంలోని పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో పి.ఎం.వి.బి.ఆర్.వైపథక అమలుపై క్రెడాయ్ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎఫ్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ పథకం 2025 ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని చెప్పారు. ఈ పథకం ద్వారా తొలిసారిగా ఉద్యోగం పొందిన వ్యక్తి ఖాతాలో ఒక నెల ఈపీఎఫ్ వేతనాన్ని (బేసిక్ండి ఎ) ప్రభుత్వం రెండు విడతల్లో జమ చేస్తుందని చెప్పారు. ఆ మొత్తం గరిష్టంగా పదిహేను వేల రూపాయల వరకు పొందవచ్చని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా మొదటిసారి ఉద్యోగంలో చేరే దాదాపు 1.92 కోట్ల మందికి ఈ పథకం వల్ల లబ్ధి చేకూరుతుందన్నారు. అదే సమయంలో అటు ఉద్యోగితో పాటు... ఇటు యజమానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కనీసం ఆరు నెలల నిరంతర ఉపాధి ప్రాతిపదికన నియమించుకున్న ప్రతి అదనపు ఉద్యోగి కోసం యాజమాన్యాలకు నెలకు వెయ్యి రూపాయల నుంచి 3000 రూపాయల వరకు రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుందని చెప్పారు. ఉద్యోగులకు ప్రత్యక్ష నగదు బదిలీ (డి బి టి) ద్వారా, యాజమాన్యాలకు వారి పాన్ అనుసంధానిత ఖాతాల ద్వారా చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. 2025 ఆగస్టు ఒకటి నుంచి 2027 జులై 31 మధ్యకాలంలో కల్పించిన ఉద్యోగాలకు ఈ పథక ప్రయోజనాలు వర్తిస్తాయని తెలిపారు. 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని, ఇందు నిమిత్తం 99,446 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ఈ పథకాన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న యజమాని అమలు చేయాలని వెంకటేశ్వర్లు చెప్పారు. రాజమండ్రి ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయ పరిధిలో ఉమ్మడి తూర్పుగోదావరి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 12 వేల కంపెనీలు నమోదై ఉన్నాయని, వీరంతా తప్పనిసరిగా ఈ పథకాన్ని అమలు చేయాలని చెప్పారు. ఉద్యోగుల పి ఎఫ్ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని, జరిమా నాలు విధిస్తామని ఆయన చెప్పారు. నిర్మాణ రంగంలో ఎక్కువమంది పనిచేస్తున్నారని వారంతా పథక పరిధిలో వచ్చేలా క్రెడాయ్ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్య నిధి సంస్థలో సభ్యత్వం తీసుకుని కనీసం ఒక సంవత్సరం సర్వీస్ కలిగిన వారికి ప్రమాద బీమా రెండున్నర లక్షల రూపాయల నుంచి 7 లక్షల రూపాయల వరకు లభిస్తుందని చెప్పారు.ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల సంఘాలు, రైస్ అసోసియేషన్లు, ఆక్వా, హొటల్, చేనేత కార్మికుల సంఘాలతో సమావేశాలు నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పీఎఫ్ కమిషనర్లు యు. శ్రీనివాసరావు, రాధానాథ్ పట్నాయక్, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కృష్ణ, కార్మిక శాఖ అధికారులు, క్రెడాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖండవల్లి పిఏసిఎస్ అధ్యక్షులుగా రవివర్మ ప్రమాణ స్వీకారం



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి విశాల సహకార పరపతి సంఘానికి అధ్యక్షుడిగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ భూపతిరాజు రవివర్మ అక్టోబర్ 13వ తేదీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. నిడదవోలు శాసనసభ్యులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్, నిడదవోలు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావుల ఆశీస్సులతో ఖండవల్లి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా నియమితులైన భూపతిరాజు రవివర్మ అధ్యక్ష పదవికి ప్రమాణస్వీకారం చేయగా డైరెక్టర్లుగా మొల్లేటి శ్రీనివాస్, అనుకుల శ్రీనివాస్లు ప్రమాణస్వీకారం చేసినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిదిండి నాగరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు అతికాల రామకృష్ణమ్మ, మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి కుమార్, ఖండవల్లి సహకార సంఘం కార్యదర్శి పి. వి. రమణ మరియు కూటమి నాయకులు గ్రామ రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానంపై పీఎంపీలకు అవగాహన




**అనపర్తి, మేజర్ న్యూస్ :** మరణానంతరం అవయవాలు దానంతో మరో ఎనిమిది మంది ప్రాణాలు కాపాడవచ్చని రాజమండ్రికి చెందిన సన్ స్టార్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కోదండరామ్, డాక్టర్ నక్కా సుధాకర్ అన్నారు.బుధవారం పొలమూరు గ్రామంలోని శ్రీనివాసం ఫంక్షన్ హాల్ నందు కమ్యూనిటీ పారామెడిక్స్ & ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం పురస్కరించుకుని అవగాహన సదస్సు మండల వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సన్ స్టార్ ఆసుపత్రి న్యూరోసర్జన్ డాక్టర్ జమ్ము కోదండరామ్ మాట్లాడుతూ అవయవ దానం యొక్క ప్రాముఖ్యత పెంచడానికి ప్రతి సంవత్సరం ఆగష్టు13వ తేదీన అవయవ దాన దినోత్సవం నిర్వహిస్తున్నారని ఒక వ్యక్తి అవయవ దానం వలన పది మంది ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.ప్రభుత్వం వారి జీవన్ దాన్ పదకం పై అవగాహన కల్పించారు. అలాగే మెదడుకు వచ్చే రుగ్మతలను ఎలా గుర్తించాలి, ఏవిధమైన ప్రాథమిక వైద్యం అందించాలో వివరించారు. ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ మరణించిన వ్యక్తి మూత్రపిండాలు,గుండె, క్లోమం,కళ్ళు, మరియు ఊపిరితిత్తులు వంటి అవయవ దానాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తుల ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరూ అవయవదానం పై అవగాహన కల్పించాలని అన్నారు.గైనకాలజిస్ట్ డాక్టర్ కె భాగ్యప్రీతి గర్భకోశ వ్యాధులపై అవగాహన కల్పించారు.యూరాలజిస్ట్ డాక్టర్ కె హరీష్ కిడ్నీ లో వచ్చే రాళ్ళు గురించి వివరించారు. అలాగే కిడ్నీ దానం చేసేటప్పుడు తీసుకునే జాగ్రత్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మీడియా కన్వీనర్, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి పీ చిన్ని, మండల కార్యదర్శి డి సాయి రామారెడ్డి,కోశాధికారి నీలంశెట్టి శ్రీనివాస్,ఎన్ఎస్ చలం,కేఎస్ఎన్ మూర్తి, పి బాలసుబ్రహ్మణ్యం, డీఎమ్ వెంకటపతి రాజు,ఇజ్జు తిరుపతి రావు, సాగి సూర్యనారాయణ రాజు,ఎన్ నరేంద్రరెడ్డి,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ




**గండేపల్లి,మేజర్న్యూస్ :** వ్యవసాయ క్షేత్రాల్లో కష్టపడుతున్న మహిళల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఆదిత్య యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల ఆధ్వర్యంలో ఎర్రంపాలెం గ్రామంలో మహిళా వ్యవసాయ కూలీలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం" నిర్వహించినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస్రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా కూలీలకు సూర్య కాంతి, దుమ్ము, కీటకాల నుంచి రక్షణ కల్పించే విధంగా ఫుల్ హాండ్స్ చొక్కాలు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సహకారంతో సేకరించిన 85 కొత్త మరియు ఉపయోగయోగ్యంగా ఉన్న చొక్కాలు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఎం. దుర్గారావు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులు తీసుకున్న ఈ మంచి ఆలోచనను అభినందించారు. చొక్కాలు అందు కున్న మహిళలు తమ కృతజ్ఞతలు తెలుపుతూ, ఇవి తాము పొలాల్లో పని చేసేటప్పుడు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని సంతోషం వ్యక్తం చేసారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్. ఐ.వి.వీరాంజనేయులు వాలంటీర్ల కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమాజపరంగా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## నక్క వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేటలో వైసిపి నాయకులు నక్క వెంకటేశ్వరరావు (అబ్బు) తల్లి ఇటీవలే అనారోగ్యంగా కారణంగా మృతి చెందింది. ఆ కుటుంబాన్ని జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పరామర్శించారు. ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ ముల్లంపాక సురేష్, నీలాద్రిరావుపేట మాజీ సర్పంచ్ దారబల్ల రాంబాబు తదితరులు కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. అప్పారావ్ కాపు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నే దూరి భాస్కరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంధం చంటిబాబు, బిజెపి సీనియర్ నాయకులు దార బల్ల వీర్రాజు,వైసీపీ నాయకులు గడ్డం సురేంద్ర, జోడా చైతన్య , తదితరులు ఉన్నారు..

## ముక్కామల సొసైటీ అధ్యక్షులుగా వెంద్ర వెంకట రామమూర్తి ప్రమాణ స్వీకారం

**- డైరెక్టర్లుగా కూనపురెడ్డి సుబ్బారావు, ఉమ్మిడి దుర్గాదేవి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా ఆగస్టు 13వ తేదీ బుధవారం ముక్కామల గ్రామానికి చెందిన వెంద్ర వెంకట రామమూర్తి ప్రమాణస్వీకారం చేశారు. నిడదవోలు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు కందులదుర్గేష్, నిడదవోలు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావుల ఆశీస్సులతో ముక్కామల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా నియమితులైన వేంద్ర వెంకట రామమూర్తి డైరెక్టర్లుగా ముత్యాల వారిపాలెం గ్రామానికి చెందిన కూనప రెడ్డి సుబ్బారావు, ఉమ్మిడి వారిపాలెం గ్రామానికి చెందిన శ్రీమతి ఉమ్మడి దుర్గాదేవి పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కామల తెదేపా పార్టీ అధ్యక్షుడు నల్ల సురేంద్ర, జనసేన పార్టీ అధ్యక్షుడు రేలంగి రాజేష్, కూటమి నాయకులు, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ యోజన

- తాడిపర్రు నుండి వెలగదుర్రు వరకు ట్రాక్టర్లతో నిర్వహించిన అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతగా ర్యాలీ
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేసిన రైతన్నలు, కార్యకర్తలు, నేతలు
- భారీ వర్షంలో సైతం కొనసాగిన ర్యాలీ.. ట్రాక్టర్ నడుపుతూ ప్రజలకు అభివాదం చేసిన మంత్రి కందుల దుర్గేష్
- రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఇది రైతుల బాగు కోరే మంచి ప్రభుత్వమని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్
- **2047** నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధిద్దామని, సీఎం, డిప్యూటీ సీఎంలకు చేయూతనందించాలని మంత్రి దుర్గేష్ పిలుపు



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ హామీల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన అమలు చేశామని తద్వారా రైతన్నల ఖాతాల్లో రూ.20వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని జమ చేశామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బుధవారం నిడదవోలు నియోజకవర్గంలోని తాడిపర్రు నుండి వెలగదుర్రు వరకు ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. మంత్రి కందుల దుర్గేష్ ఆకుపచ్చ కండువా వేసుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా ట్రాక్టర్ ను నడుపుతూ ప్రజలకు అభివాదం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు విడుదల చేసిన దానికి కృతజ్ఞతగా భారీ వర్షంలో సైతం ర్యాలీ చేపట్టామన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో తమకు ఆర్థిక సహకారం అందించిన సీఎం,డిప్యూటీ సీఎంలు సుఖంగా ఉండాలని రైతన్నలు నినదించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఇది రైతుల బాగు కోరే మంచి ప్రభుత్వమని పేర్కొంటూ అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన ద్వారా సన్న, చిన్నకారు, కౌలు అన్ని కేటగిరీల రైతులకు మొత్తం మూడు విడతల్లో రైతన్నల ఖాతాల్లో రూ.20000 లబ్ధి చేకూరుస్తున్నామన్నారు.అందులో భాగంగా తొలివిడతగా కేంద్రం 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు, రెండో విడతగా రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.5వేలు, కేంద్రం రూ.2 వేలు, మూడో విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేలు, కేంద్రం రూ.2 వేలు మొత్తంగా ప్రతి ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ యోజన క్రింద అర్హులైన ప్రతి రైతన్నకు రూ.20,000 సాయం అందించనున్నాయని పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.14,000, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.6000 ఉంటుందన్నారు. ఇప్పటికే తొలి విడతగా రాష్ట్ర వాటాగా రూ.5000, కేంద్రవాటాగా రూ.2000 మొత్తం రూ.7000 రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. గత ప్రభుత్వం రైతులకు కులం ఆపాదించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము రైతును రైతుగానే చూస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో కొన్ని కులాలకు మాత్రమే లబ్ధి చేకూర్చకుండా ప్రతి రైతుకు తాము మేలు చేకూర్చామన్నారు. అన్నదాతలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో కౌలు రైతుకు ప్రత్యేక కార్డు, యజమానికి మరో కార్డు అందించామన్నారు. రైతులకు ఇచ్చిన హామీ నెరవేరుస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని, ఇది ప్రజలకు మంచి చేసే ప్రభుత్వమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పంటల సాగుకు ఆర్థిక తోడ్పాటు కోసం అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడంతో రైతులు,కార్యకర్తలు, నేతలు ఉత్సాహంగా విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

-2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాధిద్దాం:మంత్రి కందుల దుర్గేష్

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమృతహస్తాల మీదుగా ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభిస్తున్నామన్నారు. బటన్ నొక్కే కార్యక్రమాలలా కాకుండా రాబోయే రోజుల్లో రాష్ట్రంలో సంక్షేమం అందించడంతో పాటు సంపూర్ణ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.ఈక్రమంలోసీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు పూర్తి చేయూతనందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు,ఇతరనాయకులు,రైతులు పాల్గొన్నారు.

# నషాముక్త్ (మత్తు పదార్ధాల రహిత) మండలంగా కృషి చేద్దాం



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ పై ప్రతిజ్ఞ మరియు అవగాహన సదస్సులు మోహన్ కళాశాల, ఏపిఎస్పి, సర్పవరం, కాకినాడ నందు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ,కాకినాడ మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ అనేది భారత్ ప్రభుత్వము ప్రారంభించిన ఒక జాతీయ అవగాహన కార్యక్రమం. ఈ కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని మత్తు పదార్ధాలు రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈరోజున స్కూల్ మరియు కళాశాలల నందు అవగాహన కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ముఖ్యంగా ఈ నషా ముక్త్ భారత్ ముఖ్య ప్రధాన ఉద్దేశ్యం మత్తుపదార్ధాల వినియోగాన్ని తగ్గించడం, యువతలో ఆరోగ్య కరమైన అలవాట్లను పెంపోందించడం, కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి దిశగా నడిపించడం. మన దేశం యొక్క భవిష్యత్తు మన యువత చేతుల్లో ఉంది. కానీ ఆ యువతలో చాలా మంది మత్తు పదార్ధాల బారిన పడుతున్నారు. పొగాకు, మద్యం, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్ధాలు ఒక్క వ్యక్తినే కాకుండా, మొత్తం కుటుంబాన్ని మరియు సమాజాన్ని నాశనం చేస్తాయి. మత్తు పదార్ధాల తీసుకోవడం వలన

శరీర ఆరోగ్యం పాడవుతుంది, గుండె, ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బతింటాయి. చదువు, ఉద్యోగం, వ్యాపారం అన్నీ దెబ్బతింటాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక నష్టం, నేరాలు పెరుగుతాయి. చివరికి ప్రాణ నష్టం కూడా సంభవిస్తుంది.మనమందరం గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే, మత్తు పదార్ధాల బానిసత్వం ఒక రోగం, కానీ ఇది నివారించగలిగిన రోగం. మనం చిన్నప్పటినుంచే సరైన అలవాట్లు పెంపొందించుకుంటే, ఇలాంటి ప్రమాదాల నుండి దూరంగా ఉండవచ్చు. మనం ఎప్పుడూ మత్తు పదార్ధాలను తాకకూడదు.

మన స్నేహితులు, బంధువులు, పొరుగువారు ఈ అలవాట్లలో ఉంటే, వారిని ప్రేమతో, సహనంతో మార్చడానికి ప్రయత్నించాలి.

గ్రామం, పాఠశాల, కాలేజీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పిల్లలు, యువతలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు పెంపొందించాలి.ఎవరైనా విద్యార్ధులు మత్తు పదార్ధలు వాడుతున్నట్లు సమాచారం తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 112 లేదా 14446 కి కాల్ చేసి సమాచార ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్, చైల్డ్ హెల్ప్ లైన్1098 లక్ష్మి , క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బి కుమారి , ఐ సి డి యస్ అంగన్వాడీ టీచర్ , కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.


## పార్క్స్ స్వీపర్లకు వేతనాలు పెంచి, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజలు ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశం పార్క్స్. తెల్లవారుజాము నుండే ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు వాకింగ్లు,జాగింగ్లు,యోగాలు చేసే ప్రదేశం పార్క్స్ అలాంటి పార్కుల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పార్క్స్ స్వీపర్ల కూలీలకు వేతనాల పెంచాలని, వారికి పిఎఫ్,ఈఎస్ఐ వర్తింపచేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు... బుధవారం ఉదయం గాంధీనగర్ పార్క్, కుళాయి చెరువు పార్క్ లో పనిచేస్తున్న పార్కు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్ సిటీ లో ఉన్న పార్కులలో కుళాయి చెరువు పార్క్, గాంధీనగర్ పార్కులో సుమారుగా 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్క్స్ స్వీపర్లకు, మొక్కలను ట్రిమ్మింగ్ చేయు వారికి 9 వేల రూపాయలు మాత్రమే జీతాలు మంజూరు చేస్తున్నారని,చాలీచాలని జీతాలతో, అర్ధాకులతో అలమటిస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ అప్పుల ఊబిలో కోరుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ప్రభుత్వం పెంచిన క్యాటగిరీలో భాగంగా 15 వేల రూపాయలు జీతం పెంచాలని ఆయన అన్నారు. అనారోగ్యాలు బారిన పడితే ఆదుకునే నాధుడు కరువేయడని,కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం వైద్యం చేయించుకోవాలంటే వందల్లో కాకుండా వేళల్లో ఖర్చువుతుంది అని, ఖరీదైన వైద్యం చేయించుకోలేని దీన పరిస్థితిలో పార్క్స్ స్వీపర్లు ఉన్నారని, పార్క్ కాంట్రాక్టర్ సుమారు అయిదు నెలలుగా పీఎఫ్, పీఎస్ఐ చెల్లించడంలో అలసత్వం వహిస్తు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీని కారణంగా వైద్య నిమిత్తం ఈఎస్ఐ హాస్పిటల్ కి వెళ్ళిన కార్మికులకు వైద్యం అందక నిస్సహాయ స్థితిలో వెనక తిరిగి వస్తున్నారని,ఈఎస్ఐ చెల్లించలేని కారణంగా వైద్యులు వైద్యం చేయుటకు నిరాకరిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి పార్క్స్ స్వీపర్లకు ాఖీ ,జు×  కాంట్రాక్టర్ ద్వారా చెల్లించేందుకు చొరవ చూపాలని ఆయన అన్నారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగిన, అనారోగ్య బారిన పడిన కాంట్రాక్టర్ కార్మికుల ఆదుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు పద్మ, దుర్గా,వెంకటలక్ష్మి, కనక, లక్ష్మీ ,అప్పయ్యమ్మ , కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## నీటి నిర్వహణకు అక్రమంగా నెలకు 40 రూపాయలు వసూలు, మున్సిపల్ కార్పొరేషన్ వారు చర్యలు తీసుకోవాలి

- ప్రతి అపార్ట్మెంటుకు ఒక త్రాగునీటి కుళాయి వేయించాలని కాకినాడ పర్లవపేట ప్రజలు డిమాండ్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పార్లవపేటలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ నుండి నీళ్లు రావాలంటే అపార్ట్మెంట్ వాసులకు ప్రతి ఫ్లాట్ కు నెలకు 50 రూపాయలు కట్టాలని స్థానిక టిడిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి కుటుంబం 40 రూపాయల కడుతుందని ఇది భారంగా ఉందని అక్కడ ప్రజలు తెలియజేశారు. మోటర్ పోయినప్పుడల్లా రిపేర్లకి డబ్బులు వసూలు చేయడం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ వారిని కలిసి పరలోపేట ప్రజలు రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు, ఆ సందర్భంగా అడిషనల్ కమిషనర్ సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ ను కలవమని తెలిపారు, సూపర్ఇంటెండెంట్ ఇంజనీర్ వారిని కలవగా అసిస్టెంట్ ఇంజనీర్ ని పిలిపించి పై విషయాలపై అడగగా, అసిస్టెంట్ ఇంజనీర్ వారు మాట్లాడుతూ వాటర్ ట్యాంకులు దాని మోటార్లు నిర్వహణ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ సందర్భంగా సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ పరలోపేటకు ఇన్స్పెక్షన్‌కి వెళ్ళమని, నిర్వహణ సమస్యలు మరియు నూతన కుళాయి కనెక్షన్ల కోసం పూర్తి విషయాలు తెలియజేయమని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి రంబాల సతీష్, జిల్లా కార్యదర్శి శివకోటి రాజు, కమిటీ సభ్యులు వి. మంగ, జీవన, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**- ఇన్స్పెక్టర్ పి.వి. సూర్య మోహన్**
**- చదువుతో బంగారు భవిష్యత్తు**
**- జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్.అనంత ప్రదీప్**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నషా ముక్త్ భారత్ అభియాన్ (మాదక ద్రవ్యల నిర్మూలన) కార్యక్రమంలో భాగంగా, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఈగల్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ హాస్పిటల్ డి-అడిక్షన్ సెంటర్ మరియు పుస్కారమాత డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం వద్ద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.వి. సూర్య మోహన్ మాట్లాడుతూ, "భారతదేశాన్ని మత్తు పదార్థాల రహిత దేశంగా తీర్చిదిద్దడం ప్రతి పౌరుడి బాధ్యత" అని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని వెంటనే కౌన్సిలింగ్ కోసం డి-అడిక్షన్ సెంటర్లకు తీసుకెళ్లాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా లేదా విక్రయం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1972 నంబర్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్. అనంత ప్రదీప్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలగాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా, ఉన్నత విద్యతో బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులతో మత్తుపదార్థాల వ్యతిరేక నినాదంతో ప్రతిజ్ఞ చేయించడం, నషా ముక్త్ భారత్ అభియాన్ గోడపత్రికల ఆవిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, ఈగల్ టీమ్, ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, పుస్కారమాత ఆర్గనైజేషన్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 60 మంది ఎంపిక

**- నియామక పత్రాలు అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**



**రామచంద్రపురం,మేజర్ న్యూస్:** రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారు. వారు వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో బుధవారం జరిగిన జాబ్ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎన్నికైన అభ్యర్థులకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గారి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. ఈ జాబ్ మేళాలో ఎల్ %డ% టి కంస్ట్రక్షన్స్ 36, ఆవిష్కరన్ 05, ఎం ఆర్ ఎఫ్ 05, వెల్స్పూన్ 05 , ట్రై టెక్ 02, వరుణ్ మోటార్స్ 07 మొత్తం 60 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్, కాంచీపురంలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం రామచంద్రపురంలో వారం వారం జాబ్ మేళా నిర్వహిస్తున్న రామ్ కుమార్, అనిల్ ను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 60 మంది మంత్రి సుభాష్‌కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గారికి, కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురి దుర్మారణం



**రంపచోడవరం,మేజర్న్యూస్ :** రంపచోడ వరం మండలం భూపతిపాలెం రిజర్వా యర్ సమీపంలో బుధవారం తెల్లవారు జామునగుర్తుతెలియని వాహనం మోటార్ బైక్‌ని ఢీ కొట్టిన ఘటనలో ఇరువురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాల య్యారు. మృతులు కాకినాడ జిల్లా తిమ్మా పురం పంచాయితీ రామవరం గ్రామానికి చెందిన గోసలి దేవుడు, జి వీరబాబుగా గుర్తించారు. వీరు ప్రయాణం చేస్తున్న మోటార్ బైక్ ను ఒక గుర్తు తెలియని భారీ వాహనం ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చునని భావిస్తు న్నారు. ప్రమాద తీవ్రత వలన మోటార్ బైక్‌తో సహా మృతదేహాలు రహదారి పై ప్రమాద స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. మృతదేహాలు పోస్టుమార్టం కోసం రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ఎస్ కే.దుర్గాదేవి**
**- బాలల విభాగం పరిరక్షణ కౌన్సిలర్ బి.దుర్గారాణి**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ ఎస్ కె దుర్గాదేవి మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ పై ప్రతిజ్ఞ మరియు అవగాహన సదస్సులను పిఠాపురం స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ కళాశాల నందు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ దుర్గాదేవి మాట్లాడుతూ... నషా ముక్త్ భారత్ అభియాన్ అనేది భారత్ ప్రభుత్వము ప్రారంభించిన ఒక జాతీయ అవగాహన కార్యక్రమమని, ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని మత్తు పదార్థాల రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలు మరియు కళాశాలల నందు అవగాహన కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్య ంగా ఈ నషా ముక్త్ భారత్ ముఖ్య ప్రధాన ఉద్దేశ్యం మత్తుపదార్థాల వినియోగాన్ని తగ్గించడం, యువతలో ఆరోగ్య కరమైన అలవాట్లను పెంపొందించడం, కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి దిశగా నడిపిం చడం అన్నారు. మన దేశం యొక్క భవిష్యత్తు మన యువత చేతుల్లో ఉం దని, ఆ యువతలో చాలా మంది మత్తు పదార్థాల బారిన పడుతున్నారని, పొగాకు, మద్యం, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు ఒక్క వ్యక్తినే కాకుండా, మొత్తం కుటుంబాన్ని మరియు సమాజాన్ని నాశనం చేస్తాయన్నారు. మత్తు పదార్థాల బానిసత్వం ఒక రోగం, కానీ ఇది నివారించగలిగిన రోగం కాబట్టి మనం చిన్నప్పటినుంచే సరైన అలవాట్లు పెంపొందించుకుంటే, ఇలాంటి ప్రమాదాల నుండి దూరంగా ఉండవచ్చని, గ్రామం, పాఠశాల, కాలేజీ స్థాయిలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు, యువతలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు పెంపొంది ంచాలని, ఎవరైనా విద్యార్థులు మత్తు పదార్థాలు వాడుతున్నట్లు సమాచారం తెలిసినా, చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 112కి లేదా 1933కి కాల్ చేసి సమాచారమివ్వాలన్నారు.అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, బి పి సి సూర్యకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు రత్నకుమారి, శాంతకుమారి, అమరావతి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు రక్త పరీక్షపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

**- డి ఎం అండ్ హెచ్ ఓ భరత లక్ష్మి**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జాతీ య ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ%శీ%లో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రి నందు ఏ.ఆర్.టి పని చేస్తున్న కౌన్సెలర్స్ కు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను గుర్తించుట రక్త పరీక్షల నిర్వహణ అనే అంశం పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ భరత లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్. ఐ.వి పరీక్షల శాతం పెంచాలని, ప్రతీ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుని నుండి నలు గురి బాగస్వాములను గుర్తించి, వారికి హెచ్.ఐ.వి పరీక్షలు నిర్వహించి, వారి నుండి వేరొకరికి హెచ్.ఐ.వి వ్యాధి శోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారురు, ఈ కార్యక్రమలో డా.ఐ. ప్రభాకర రావు, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ అధికారి ఆదిలింగం గంటల, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్, ఏ.హరినాథ కుమార్, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, శ్రీ. జాన్ ప్రోగ్రామ్ కొ-ఆర్డినేటర్, వి.హెచ్.ఎస్ బాలాజీ పి. సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగర వేసి దేశ ఐక్యత చాటాలి




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జాతీయ జెండా ఎగర వేసి భారత దేశ ఐక్యతను చాటాలని రంపచోడవరం మండల బిజెపి అధ్యక్షులు సోళ్ల విశ్వా రెడ్డి పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం వాడపల్లి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ఆజాద్ క అమృత్ హర్ ఘర్ తిరంగా అభియాన్ మహోత్సవంలో భాగంగా హర్ గర్ తిరంగా ర్యాలీ బుధవారం వాడపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మువ్వన్నెల జెండాలను చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి రంపచోడవరం మండలం బిజెపి అధ్యక్షులు చోళ విశ్వా రెడ్డి నేతృత్వం వహించారు. ఈసందర్భంగా విశ్వారెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వారి ఇండ్లపై తమ కుటుంబ సభ్యులతో జాతీయ జెండాను ఎగరవేసి, దేశ ఐక్యతను చాటుదామని పిలుపునిచ్చారు. ఈ తిరంగా ర్యాలీలో మండల కార్యదర్శి వలల బుల్లయ్య, జీడం ఆదిరెడ్డి, కురసం వెంకన్న దొర, కుంజం చిన్నాల దొర, మడకం బాపూజీ దొర, మడకం బాపన్న దొర, కురసం రామారావు వార్డ్ సభ్యులు తాము మట్టి దొర, ప్రధాన ఉపాధ్యాయులు కె ఏ ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరిబీజం తొలగించకుండా అత్యవసర శస్త్ర చికిత్స

**- బాలుడు ప్రాణాలు కాపాడిన వైద్యులు**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** వరిబీజం తొలగించకుండా అత్యవసర శస్త్ర చికిత్స చేసినట్లు డాక్టర్ ప్రణీత్ తెలిపారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన 12 సం వయసుగల గొర్రెల సాత్విక్ అనే అబ్బాయి మేడ మీద ఆడుకొనుచుండగా కాలు జారి, స్లాబు మీద నుండి పడిపోవడం వలన ఇనుప ఊస కుడి బీజం లోనికి చొచ్చుకునిపోయి, కుడి బీజానికి తీవ్ర గాయం అయింది. అత్యవసరంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు బాలుని తీసుకురాగా వైద్యాధికారి ప్రణీత్, వైద్యాధికారిణి పి వినూష ఆధ్వర్యంలో పేషెం ట్‌కు వరిబీజం తొలిగించకుండా అత్యవసర శస్త్ర చికిత్స జరిపి పొట్టభాగం వరకు ఉన్న ఇన్ఫెక్షన్‌ను తొలిగించి పేషెంట్ ప్రాణా పాయం నుండి కాపాడిగలిగారు. ఈ చికిత్సలో వైద్య సిబ్బంది ఉన్నారు.

# మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా వడ్లూరు - తీపర్రు రహదారికి శంకుస్థాపన

- సకాలంలో పనులు పూర్తి చేయాలని,
రోడ్ల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్లకు ఆదేశం
- వీలైనంత త్వరగా ప్రజలకు
రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని సూచన
- త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలో
రూ.25 కోట్లతో నూతన రోడ్లు వేస్తామని వెల్లడి
- నియోజకవర్గంలో పుంత రోడ్లు,
డ్రెయిన్ల నిర్మాణం చేపడామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్




**నిడదవోలు, మేజర్ న్యూస్ :** త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలో రూ.25 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.బుధవారం ఉండ్రాజవరం మండలం తీపర్రు వంతెన నుండి తాడిపర్రు శివారు వెంకటేశ్వరస్వామి ఆలయం దగ్గర తీపర్రు నుండి వడ్లూరు వెళ్లే దాదాపు 9.6 కి.మీల ఆర్ అండ్ బీరోడ్డుకు మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాబార్డు సాయంతో రూరల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ ఫండ్ క్రింద రూ.24 లక్షల వ్యయంతో 4 గ్రామాలకు అనుసంధానం చేసే వడ్లూరు- తీపర్రు ఆర్ అండ్ బీ రహదారికి శంకుస్థాపన చేసినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. తద్వారా ఆయా గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం కలుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఆర్ అండ్ రోడ్ల వేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వానికి సైతం ప్రతిపాదనలు పెట్టామన్నారు.

ఇప్పటికే కానూరు దగ్గర సిమెంట్ రోడ్డు మంజూరైందని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరలోనే రూ.20 కోట్ల ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో నిడదవోలు నియోజకవర్గంలో మరిన్ని రోడ్లను వేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అంతేగాక రూ.5 కోట్లతో ఎంపీ ఫండ్స్ నుండి నిధులు తీసుకువచ్చి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. రోడ్ల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్లకు మంత్రి దుర్గేష్ సూచించారు. సకాలంలో రోడ్ల నిర్మాణం పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. గత ప్రభుత్వం కొత్త రోడ్లు నిర్మించకపోగా, ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకు తట్టెడు మట్టి కూడా వేయలేదని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు.గత ఐదేళ్లలో నరకానికి చిరునామాగా మారిన రహదారులు ప్రజలు చూశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం దిగ్విజయంగా చేపట్టామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో నాబార్డు నిధుల సాయంతో అన్ని గ్రామాల్లో రోడ్లను నిర్మిస్తున్నామన్నారు.మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని పుంత రోడ్లను సైతం నిర్మిస్తామన్నారు. డ్రెయిన్ల నిర్మాణం చేపడతామన్నారు.

ఈ విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి రోడ్లు, డ్రెయిన్ల అంశంపై చర్చిస్తామన్నారు. ఇంకా చాలా రోడ్లు బాగు చేయించాల్సిన అవసరముందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. గత పాలకుల పాపం వెంటాడుతుండటం వల్ల కొన్ని అంశాల్లో ఆలస్యం జరుగుతుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో స్కిల్ డెవలప్ మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ శానిటేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పూర్తి రోజు వారంతపు సెలవు అమలు చేయాలని, పండగ సెలవు ఇవ్వాలని, క్యాజువల్ లీవ్‌లు అమలు చేయాలని, అలాగే ప్రతీరోజు మలినాలను శుభ్రం చేస్తున్న కనీసభద్రత లేకుండా పోయిందని, తక్షణం రక్షణా సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వర్రే గిరిబాబు, కృష్ణ, సురేష్, అప్పారావు, సత్యనారాయణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తోకాడ గ్రామంలో రీ-సర్వే ఫైనల్ ROR గ్రామ సభ




- భూవివాదాల నివారణకు రీ-సర్వే కీలకం
- కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ ఫేజ్-1లో భాగంగా 02.08.2025న జారీ చేసిన 13వ నోటిఫికేషన్ ప్రకారం రాజానగరం మండలంలోని తోకాడ గ్రామంలో ఫైనల్ =ా= గ్రామ సభకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రీ-సర్వే ప్రక్రియ భూహక్కులు స్పష్టతకు రావడం, భూవివాదాలు తగ్గడం, రికార్డుల ఖచ్చితత్వానికి దోహదం చేస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ విజయ వంతానికి గ్రామ ప్రజలు, అధికారులు సమన్వయం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. సాంకేతిక పద్ధతులతో ఖచ్చితమైన భూ రికార్డులు సేకరించామని, ఇవి భవిష్యత్తులో భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగ పడతాయని తెలిపారు. రీ సర్వే ప్రక్రియ నేపథ్యం కు సంబంధించిగ్రామ సభలో వివరాలు తెలియ చేయడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. వాటి పై వొచ్చిన అభ్యంతరాలను కూడా పరిగణన లోనికి తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.

ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో మొత్తం 658 సర్వే నంబర్లకు 3410 LPM DLR పబ్లికేషన్ చేయగా, గ్రామ విస్తీర్ణం 4674.19 ఎకరాలు ఉండగా, రీ-సర్వే అనంతరం 4654.969 ఎకరాలు నిర్ధారించబడ్డాయి.ప్రభుత్వ భూమి సర్వే నంబర్లు 247 (341.65 ఎకరాలు) ఉండగా, రీ-సర్వే అనంతరం 341.052 ఎకరాలు ఖరారయ్యాయి. ప్రైవేట్ భూమి సర్వే నంబర్లు 415 (4332.54 ఎకరాలు) ఉండగా, రీ-సర్వే అనంతరం 4313.91 ఎకరాలు నమోదయ్యాయి. మొత్తం ఖాతాలు 1938 నుండి 1924కు తగ్గాయనీ వెల్లడించారు. ఈ గ్రామ సభలో సర్వే అధికారి మోహన్ రావు, తహసిల్దార్ జి.ఎల్.వి. దేవి, రెవెన్యూ, సర్వే, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్ -అజెంక్య డీవై పాటిల్ కీలక ఒప్పందం...

### నిజాంపేటలో అత్యాధునిక 800 పడకల ఆసుపత్రి

**రాజమహేంద్రవరం మేజర్ న్యూస్** ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ సంస్థలు ఒక వ్యూహాత్మక నిర్వహణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిజాంపేటలో 800 పడకల అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రిని కలిసి నిర్వహిస్తాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించడమే ఈ రెండు సంస్థల లక్ష్యం. ఈ కొత్త ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వాటికి మంచి వైద్యం అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం వేరే చోటుకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఆసుపత్రి నిర్మాణాన్ని దశలవారీగా పూర్తి చేస్తారు. ఒక్కో దశ పూర్తయిన తర్వాత కొత్త సేవలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్ ఛైర్మన్ దండు శివ రామ రాజు మాట్లాడుతూ.. అందరికీ మంచి వైద్యం అందించాలనే తన కల ఈ ఆసుపత్రితో నెరవేరుతుందని అన్నారు. అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ ఛైర్మన్ డాక్టర్ అజెంక్య పాటిల్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం వల్ల రెండు సంస్థల సేవలు విస్తరించి, హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ఈ ఒప్పందానికి యూకేలోని ఆప్టిమస్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ సలహాలు ఇచ్చింది. ఈ సంస్థకు చెందిన అభయ్ అహుజా ఈ భాగస్వామ్యం దేశంలోనే ఇతర ఆరోగ్య సంస్థలకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆసుపత్రి వల్ల హైదరాబాద్ వైద్య కేంద్రంగా మరింత బలోపేతం అవుతుంది. అలాగే, ప్రజలకు సరసమైన ధరల్లో, నమ్మకమైన వైద్య సేవలు అందుతాయి.

## చింతూరు ఐటిడిఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్) కార్యక్రమాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అధికారి అపూర్వ భారత్ మాట్లాడుతూ కార్యక్రమంలో 27 ఆర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. 5 ఆర్జీలను ప్రభుత్వ నిబంధనల అనుసరించి నిర్ణీత సమయంలో పరిష్కరించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 10 ఆర్జీలు ఆర్అండ్ ఆర్‌కు సంబంధించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులు కోరారు. 12 ఇతరులు పెట్టుకున్న ఆర్జీలను ఈమెయిల్ ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వయోజనులను నూరు శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ తరగతి జరిగింది. జిల్లా వయో జన విద్య శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, మెప్మా పీడీ బి. ప్రియంవద, కాకినాడ నగరపాలక సంస్థ టిపిఆర్ఓ శైలజ, ఇతర వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరై అక్షరఆంధ్రా కార్యక్రమంలో కాకినాడ జిల్లాలోని వయోజనులను నూరు శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అక్షరాంధ్ర కార్యక్రమం కాకినాడ జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలను, నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు..కింద స్థాయి ఉద్యోగులు చేయవలసిన కార్యకలాపాలపై దిశానిద్దేశం చేయడం జరిగిందని వయోజన విద్య శాఖ ఉపసంచాలకులు పోశయ్య తెలిపారు. కాకినాడ జిల్లాను అక్షరాంధ్ర కార్యక్రమంలో మొదటి స్థానంలో నిలిపేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీఎల్డీవో అన్నమణి, డీఆర్డిఏ నుంచి అశోక్ భరత్, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.